మల్కపేట రిజర్వాయర్ కట్టపై మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేవయ్య

కాంగ్రెస్ మాటల ప్రభుత్వమే

- ఏడాది పాలనలో చేసిందేమీ లేదు
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య
- మల్కపేట రిజర్వాయర్ పరిశీలన

కోనరావుపేట, జనవరి 12: కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు.. మాటల ప్రభుత్వమేనని లేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య విమర్శించారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్.. ఏడాది పాలనలో చేసిందేమీ లేదని మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం ఆయన మల్కపేట రిజర్వాయర్‌ను సందర్శించి, మాట్లాడారు. గత ప్రభుత్వం మల్కపేట రిజర్వాయర్ పనులను 95 శాతం పూర్తి చేసి, రెండు మోటర్ల ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి చేసి టీఎంసీ నీటిని నింపిందన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు ఇటీవల ప్రాజెక్టును సందర్శించి రెండు టీఎంసీల నీరు నింపామని చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ప్రాజెక్టులో రెండు టీఎంసీల నీళ్లు నింపితే ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. ఇప్పటి వరకు మల్కపేట రిజర్వాయర్‌కు తట్టెడు మట్టి కూడా పోయలేదని ఆరోపించారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే రైతు రుణమాఫీ, రైతు భరోసా అందించడంతో పాటు సాగునీటి కరువు లేకుండా చూడాలన్నారు. రాజకీయంగా ఎదుర్కొనలేక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలపై దాడులు చేయడం సరికాదన్నారు. ఇక్కడ నేతలు ఎదురగట్ల చంద్రయ్యగౌడ్, గోపు పరశురాములు, మంతెన సంతోష్, మందాల శ్రీనివాస్, ఆరె మహేందర్, కాసర్ల రాజు, గంగసాని రమణారెడ్డి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

పాత వాహనాలు వేలం

తెలంగాణ చౌక్, జనవరి 12: జిల్లా పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లలో స్వాధీనం చేసుకున్న వాహనాలను వేలం వేయనున్నట్లు ఎస్పీ అఖిల్‌మహాజన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 54వాహనాలను తంగళ్లపల్లి మండలం తాడూర్‌లోని హెడ్‌క్వార్టర్స్‌లో ఈ నెల 18న వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో 53వాహనాలు స్క్రాప్ దశలో ఉండగా, ఒక వాహనం మాత్రమే కండిషన్‌లో ఉన్నట్లు వెల్లడించారు. ఆసక్తిగల వారు ఆధార్‌కార్డ్/ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో ఉదయం 10గంటలోపు హాజరుకావాలని సూచించారు. వివరాల కోసం ఆర్ఐని (91871 2656428) సంప్రదించాలన్నారు.

నక్క దాడిలో నలుగురికి గాయాలు

ముస్తాబాద్, జనవరి 12: నక్క దాడిలో ఆదివారం మద్దికుంటలో నలుగురు గాయపడ్డారు. అంగన్‌వాడీ ఆయా రాధ, సంఘం లక్ష్మణ్, తెర్లుమద్ది కిషన్, దీటి సత్తయ్యపై దాడి చేసి గాయపర్చింది. ఆత్మ రక్షణ కోసం ఓ వ్యక్తి కర్రతో కొట్టడం తో మృతిచెందింది. నక్క దాడిలో గాయపడిన వారిని చికిత్స కోసం సిరిసిల్ల ఏరియా దవాఖానకు తరలించారు. ఎస్ఐ గణేశ్ ఘటనా స్థలానికి చేరుకుని అటవీ శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్థానిక పశు వైద్యాధికారులు పంచానామా చేసి, ఖననం చేసినట్లు అటవీశాఖ సెక్షన్ అధికారి అంజలి తెలిపారు. అనంతరం చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి వివరాలు సేకరించారు.

కాంగ్రెస్‌ది గుండాగిరి రాజ్యం

- హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులు చేయడం దుర్మార్గ పాలనకు నిదర్శనం
- భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై దాడి సరికాదు
- జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు
- దాడి పిరికిపందల చర్య : రవిగౌడ్

ఇల్లంతకుంట రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు

ఇల్లంతకుంట రూరల్, జనవరి 12: కాంగ్రెస్ పార్టీది ఇందిరమ్మ రాజ్యం కాదు.. గుండాగిరి రాజ్యమని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు ఆరోపించారు. భువనగిరి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ అనుబంధ సంస్థ ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు దాడులు చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలని, దేశ ప్రజలకు రక్షణలేకుండా పోతుందని రాహుల్ గాంధీ మాట్లాడుతుంటే.. తెలంగాణలో మాత్రం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దాడులు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నదని మండిపడ్డారు. హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే బీఆర్ఎస్ నాయకులు, కార్యాలయాలపై దాడులు చేయడం ప్రభుత్వ దుర్మార్గ పాలనకు నిదర్శనమన్నారు. కేసీఆర్ హయాంలో గత పదేండ్లలో ఎక్కడైనా కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు అయ్యాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే ఇచ్చిన హామీలు అమలు చేయాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కూనబోయిన రఘు, నాయకులు సావనపెల్లి అనిల్, మెరుగు రాజు, స్వామియాదవ్ పాల్గొన్నారు.

పిరికిపందల చర్య

సిరిసిల్ల టౌన్, జనవరి 12: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ నేతలు జరిపిన దాడి పిరికిపందల చర్య అని బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్ విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ప్రశాంతంగా ఉంటే.. కాంగ్రెస్ ఏడాది పాలనలోనే దాడుల సంస్కృతి మొదలైందని ఆరోపించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీఎం ప్రోత్బలంతోనే దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్న తాము సందిస్తున్న ప్రశ్నలకు సమాదానం చెప్పలేకనే ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో ఎప్పుడైనా ఇలాంటి ఘటనలు చూశారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రతి దాడికి వస్తే మీ పరిస్థితి ఏంటో గుర్తుంచుకోవాలని హితవుపలికారు. అభివృద్ధి ప్రధాత కేటీఆర్‌పై చేస్తున్న వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రుల పర్యటనలు అడ్డుకుంటామని ప్రకటించారు. సమావేశంలో మట్టి శ్రీనివాస్, ముగ్దం అనిల్‌గౌడ్, కొడం వెంకటేశ్, సామల శ్రీకాంత్, అరవింద్, అజయ్‌గౌడ్, చంద్రయాదవ్, కమలాకర్, నవీన్, సాయిరోహిత్, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

దాడులు సరికాదు

ముస్తాబాద్, జనవరి 12: యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం సరికాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, ఉమ్మడి జిల్లా కోఆప్షన్ సభ్యుడు సర్వర్ పాషా, ముస్తాబాద్ పట్టణాధ్యక్షుడు ఏద్దండి నర్సింహారెడ్డి మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందున బీఆర్ఎస్ కార్యకర్తలు, కార్యాలయాలపై దాడులు చేస్తే.. మూల్యం చెల్లించక తప్పదన్నారు. పదేండ్లపాటు ప్రశాంతంగా కొనసాగిన తెలంగాణ.. ప్రస్తుతం దాడులు, గుండాగిరికి అడ్డాగా మారిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదన్నారు.

సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్

ముస్తాబాద్: బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

అప్ గ్రేడ్ పేరిట సెస్ అదనపు చార్జీలు

గంభీరావుపేట, జనవరి 12: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెబుతూనే.. 3హెచ్‌పీ మోటరు హెచ్‌పీ అప్‌గ్రేడ్ పేరిట అదనపు చార్జీలు వసూలు చేస్తున్నదని కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు కోడె రమేశ్ మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 3హెచ్‌పీ సాంక్షన్లను 5హెచ్‌పీ చేస్తూ రైతుల నుంచి ₹2,460 సెస్ వసూలు చేస్తున్నదని తెలిపారు. అదనపు చార్జీల పేరిట రైతులకు అదనపు ఆర్థిక భారం వేయడాన్ని సెస్ సంస్థ ఆలోచించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ మండల ఉపాధ్యక్షుడు ఎల్లేందర్, నేతలు విఘ్నేష్‌గౌడ్, అరవింద్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

వీర్నపల్లి, జనవరి 12: మండలకేంద్రానికి చెందిన పిట్ల మోహన్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మేమున్నాం స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ₹4 వేల విలువైన నిత్యావసర సరుకులు అందించారు. ఇక్కడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బోయిని నర్సయ్య, సభ్యులు పొన్నం దేవరాజు, గుగులోత్ బాబు, గణపతి, లింబయ్య, మదన్, శంకర్ ఉన్నారు.

ఘనంగా కాట్రేవుల పండుగ

వేములవాడ టౌన్, జనవరి 12: మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపూర్‌లో కాట్రేవుల పండుగను రైతులు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, గోలి మహేశ్, మారం కుమార్, సిరిగిరి రాంచంద్రం, శంకర్, బీఆర్ఎస్ నాయకుడు రామతీర్థపు రాజు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రైతు సంఘ అధ్యక్షుడు అన్నారం అంజయ్య, నాయకులు రేగుల సంతోష్‌బాబు, లైశెట్టి మల్లేశం, దేవయ్య, పొనగంటి మల్లేశం, శ్రీనివాస్ ఉన్నారు.

వారాల దేవయ్యకు సన్మానం

వారాల దేవయ్యను సన్మానిస్తున్న కళాకారులు

వేములవాడ టౌన్, జనవరి 11: ఇటీవల విడుదలైన గేమ్ ఛేంజర్ సినిమాలో నటించిన వేములవాడకు చెందిన వారాల దేవయ్యను ఆదివారం జిల్లా కళాకారుల కార్యాలయంలో కళాకారులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇక్కడ కళాకారుల రాష్ట్ర సంఘం కన్వీనర్ ఎల్ల పోశెట్టి, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బొడ్డ రాములు, జిల్లా ఉద్యమ కళాకారుల సంఘం అధ్యక్షుడు బొజ్జ కనకయ్య, జిల్లా అధ్యక్షుడు చామనపల్లి శ్రీనివాస్, సత్యనారాయణ, మొగిలి లక్ష్మీరాజం, బుర్రి శంకరయ్య, ఆడెపు చందు, మానువాడ లక్ష్మీనారాయణ, కోనమ్మగారి నాగరాజు, రమేశ్, కోయినేని బాలయ్య, బింగి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

'నేతన్న భరోసా' వర్తింపజేయాలి

మాట్లాడుతున్న పవర్‌లూం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్

కలెక్టరేట్, జనవరి 12: ప్రభుత్వం నేతన్న భరోసా పథకాన్ని పవర్‌లూం అనుబంధ రంగాల కార్మికులకు వర్తింపజేయాలని పవర్‌లూం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం సిరిసిల్ల బీవై నగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐటీయూ తెలంగాణ పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మూశం రమేశ్, జిల్లా అధ్యక్షుడు కోడం రమణ మాట్లాడారు. పవర్‌లూం, అనుబంధ రంగాల కార్మికులకు కూడా నేతన్న భరోసా పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ నక్క దేవదాస్, సిరిమల్ల సత్యం, గడ్డం రాజశేఖర్, బింగి సంపత్ ఉన్నారు.

అలిశెట్టి ప్రభాకర్ జీవితం స్ఫూర్తిదాయకం

తెలంగాణ చౌక్, జనవరి 12: కవి, రచయిత అలిశెట్టి ప్రభాకర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి పరశురాం పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళర్పించారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు దేవానందం, రవి, వంశీ, దేవరాజు ఉన్నారు.

బహుమతులు ప్రదానం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కళ

సిరిసిల్ల టౌన్, జనవరి 12: సంక్రాంతి వేడుకలను పురస్కరించుకొని సిరిసిల్లలోని ఆయా వార్డులలో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. నెహ్రూనగర్‌లో కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, 32వ వార్డులో కౌన్సిలర్ సయ్యద్ సీమాబేగం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ మాజీ కౌన్సిరల్ అన్నారం లావణ్య, సయ్యద్ అక్రం, కొండా అనూష, సయ్యద్ తస్లీమా, సిఖిందర్, అఫ్రోజ్ ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ (ఏ)కు మార్చాలి

గంభీరావుపేట, జనవరి 12: కామారెడ్డి డిక్లరేషన్‌లో మాట ఇచ్చిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ (డీ) నుంచి బీసీ (ఏ)కు మార్చాలని ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు డిమాండ్ చేశారు. గజసింగవరంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముదిరాజ్‌ల చైతన్య మహాసభకు ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ఐక్యతతో రాజ్యాధికారం సాధిస్తామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లు సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లక్ష్మణ్, కార్యదర్శి బాబు, నాయకులు వెంకటి, నర్సయ్య, శంకర్, దేవదాస్, ఆనందం, రమేశ్, శంకర్, మహేశ్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర నేత హన్మాండ్లు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇల్లంతకుంట: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఇల్లంతకుంట, జనవరి 12: మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో ఆదివారం జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థుల (2001-02లో ఎస్సెస్సీ బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 23ఏండ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకున్నారు. అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని.. సందడిగా గడిపారు. నాటి గురువులు ఆనందరెడ్డి, మాజిద్, మంజుల, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రావు, రామయ్య, ప్రేమ్ సాగర్, శ్రీనివాస్‌ను సన్మానించారు.

రుద్రంగి, జనవరి 12: మండల కేంద్రంలో ఆదివారం చైతన్య భారతి హైస్కూల్ విద్యార్థుల (2011-2012లో ఎస్సెస్సీ) పూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని ప్రస్తుత అనుభవాలను పంచుకున్నారు. 12 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఇక్కడ ఉపాధ్యాయులు గంగాధర్, గుర్రం పాలేశం, రాములు, శ్రీవాణి, ఉమా, వేణు, రవి ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, జనవరి 12: గొల్లపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల (2002-03లో ఎస్సెస్సీ బ్యాచ్) సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రోజంతా సందడిగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

రుద్రంగి: సమ్మేళనంలో రుద్రంగి పాఠశాల పూర్వ విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట: గురువులతో పూర్వ విద్యార్థులు

ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయింపు

సిరిసిల్ల రూరల్, జనవరి 12: పెండ్లి చేసుకుంటానని మోసం చేసిన ప్రియుడి ఇంటి ఎదుట ఆదివారం ప్రియురాలు బైఠాయించింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటకు చెందిన కంకణాల సాగర్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో ఏర్పడిన పరిచయంతో నాలుగేండ్లుగా ప్రేమించుకుంటున్నామని తెలిపింది. పెండ్లి చూసుకుందామని అడిగితే సాగర్ ముఖం చాటేశాడని పేర్కొంది. తన ఫోన్ బ్లాక్ లిస్ట్‌లో పెట్టాడని, అందుకే ఇంటి ముందు వచ్చి బైఠాయించానని వెల్లడించింది. ఎస్ఐ రామ్మోహన్, సఖీ సెంటర్ అధికారిని సరిత బాధితురాలిని సముదాయించారు. అనంతరం ఆమె బంధువులతో కలిసి స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేసింది.

కోనరావుపేట: విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ సర్పంచ్, మెగా యూత్ సభ్యులు

ఇల్లంతకుంట: విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఆలయన్స్ క్లబ్ సభ్యులు

ఆకట్టుకున్న రంగవల్లులు

కోనరావుపేట, జనవరి 12: మండలంలోని నిజామాబాద్ గ్రామంలో మెగా యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ, ముగ్గుల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అరుణరెడ్డి, సువర్ణ, శ్రీనివాస్, మధు, మహేశ్, సంతోష్, ప్రశాంత్, మెగా యూత్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే అదే గ్రామంలో పాల ముగ్గుల పోటీలను నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. ఇక్కడ పాల సంఘం అధ్యక్షుడు ఈర్ల లచ్చయ్య, కార్యదర్శి కొండమాచార్యులు, పాలకేంద్రం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట, జనవరి 12: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పురస్కరించుకుని మహిళలకు ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఇక్కడ అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆనంద్ శర్మ, డాక్టర్ జగన్‌మోహన్‌రావు, డాక్టర్ శేఖర్, నాయకులు బాలరాజు, కనకయ్య, రాజు, ఐలయ్య, నర్సయ్య, రాజేశ్వరశర్మ, తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, జనవరి 12: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బొప్పాపూర్‌లోని పాల కేంద్రం ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీ లు నిర్వహించారు. మొత్తం 120మంది విద్యార్థులు పాల్గొనగా, మాన్వాడ తేజశ్రీ, పిట్ల రక్షిత, కూర శ్రావణి, ఎర్ర హారణి బహుమతులు సాధించారు. ఈ బహుమతులను అధ్యక్షుడు కొండాపురం సత్యంరెడ్డి, డైరెక్టర్ చేతుల మీదుగా విజేతలకు అందించారు. ఇక్కడ అరికాల రామచంద్రం, ల్యాగల సతీశ్‌రెడ్డి, ఏలూరి శ్రీనివాస్, బొమ్మనవేని సుదర్శన్, ఇల్లెందుల శ్రీనివాస్‌రెడ్డి, కిషన్ ఉన్నారు.

వానరానికి అంత్యక్రియలు

సిరిసిల్ల టౌన్, జనవరి 12: సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్‌లో విద్యుత్ షాక్‌తో వానరం మృతిచెందింది. దాదాపు వందకు పైగా వానరాలు మృతి చెందిన కోతి చుట్టూ చేరుకుని గంటకు పైగా అక్కడే ఉన్నాయి. ఆ తర్వాత అవి అక్కడి నుంచి వెళ్లిపోగా, స్థానికులు మృతి చెందిన వానరానికి హిందూ సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలు నిర్వహించిన వీడియో సోషల్ వైరల్ అయ్యింది.

కవి సమ్మేళనం

సిరిసిల్ల టౌన్, జనవరి 12: గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణగౌడ్‌ను పలువురు సత్కరించారు. డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ, అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్‌కు నీరాజనంగా కవి సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు. ఇక్కడ గజ్జెల్లి రాంచంద్రం, గజ్జెల్లి కుమారస్వామి ఉన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవాలి

ఎల్లారెడ్డిపేట, జనవరి 12: విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆకాంక్షించారు. శనివారం విజ్ఞాన్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో జరిగిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి హాజరయ్యారు. వేదికపై విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని అలరించాయి. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ సాబేరాబేగం, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, కరస్పాండెంట్ లతీఫ్, ప్రిన్సిపాల్ శరత్‌కుమార్ ఉన్నారు.

విజ్ఞాన్ పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

జిల్లా కేంద్రంలోని నేతన్న చౌక్‌లో వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న సామాజిక సమరసత వేదిక నాయకులు

ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న సంఘం సభ్యులు

ఆదర్శం.. స్వామి వివేకానంద

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు

సిరిసిల్ల టౌన్: తెలంగాణ భవన్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు

రాజన్న సిరిసిల్ల, జనవరి 12 (నమస్తే తెలంగాణ)/ వేములవాడ/ సిరిసిల్ల టౌన్/ ఎల్లారెడ్డిపేట/ ఇల్లంతకుంట/ ముస్తాబాద్/చందుర్తి/ కోనరావుపేట/గంభీరావుపేట: జిల్లా వ్యాప్తంగా ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత ఆధ్యాత్మిక కీర్తిని ప్రపంచానికి చాటిన వివేకానంద సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. గొప్ప తత్వవేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, యువతకు ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. యువత సన్మార్గంలో నడిచి దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దాలన్నారు.

బీఆర్ఎస్ నేత హఠాన్మరణం

కోనరావుపేట, జనవరి 12: మామిడిపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నేత కోల గోపాల్(68) గుండెపోటుతో హఠాన్మరణం పొందాడు. శనివారం సాయంత్రం వేళలో ఉన్నట్టుండి ఛాతిలో నొప్పి, శ్వాస రాకపోవడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో దవాఖానలో చికిత్స పొందుతుండగా మృతి చెందాడు. గోపాల్‌కు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. గోపాల్ తెలంగాణ మలి దశ ఉద్యమంలో గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో నిరాహార దీక్ష చేశాడు. బీఆర్ఎస్ అధినేత కేసీఆరే ప్రాణంగా.. పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనేవాడు. గోపాల్ మృతితో పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు.

గోపాల్ (ఫైల్)

చైనా మాంజా విక్రయిస్తే చర్యలు

ముస్తాబాద్, జనవరి 12: సంక్రాంతి సంబురాల్లో భాగంగా ఎవరైనా చైనామంజా వాడినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ గణేశ్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని పతంగుల విక్రయాల షాపులను సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. చైనా మాంజాతే కలిగే అనర్థాలపై ప్రజలకు వివరించారు.

ప్రీమియర్ క్రికెట్ లీగ్ ప్రారంభం

వేమువాడ రూరల్, జనవరి 12: వట్టెంల గ్రామంలో ప్రీమియర్ క్రికెట్ లీగ్‌ను మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువకులు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రీడలు దోహద పడుతాయన్నారు. ఇక్కడ యూత్ అధ్యక్షులు రొమాల ప్రవీణ్, నేదూరి రమేశ్, గుడిసె శంకర్, విష్ణు, రాకేశ్, టోర్నీ నిర్వాహకులు రంగు వినోద్, అనిల్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకం

ఎల్లారెడ్డిపేట, జనవరి 12: బొప్పాపూర్‌లో జ్ఞానదీప్ పాఠశాలలో 10 జీపీఏ సాధించిన నలుగ